క్లుప్తంగా

కళాశాల భవనం పరిశీలన

సాక్షి ఎఫెక్ట్..

అల్లాదుర్గం(మెదక్): పెచ్చు లూడుతున్న కళాశాల భవనం అనే శీర్షికన శుక్రవారం సాక్షిలో వార్త ప్రచురితమైంది. దీంతో ఈ వార్తకు స్పందించిన సంబంధిత శాఖకు చెందిన ఏఈ అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని పరిశీలించారు. తరగతి గదిలో పెచ్చులూడిన విషయంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కళాశాల భవనం పరిస్థితి దారుణంగా ఉందని, గోడలు పెచ్చులూడే దుస్థితి మరికొన్ని గదుల్లో ఉందని సిబ్బంది తెలిపారు. తొందరలోనే మరమ్మతు పనులు చేయిస్తామని ఏఈ చెప్పారని కళాశాల సిబ్బంది తెలిపారు. ఆడిటోరియం హాల్‌లో, వరండాలో బండలు వేయకుండా వదిలి వేశారని, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి



బాల్యవివాహాలు చేసుకోవద్దని ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని గిరిజన బాలికల మినీ గురుకులంలో బాల్యవివాహాలను అరికట్టాలని కార్వెడ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అన్నారు. కార్వెడ్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సక్రుబాయ్ మాట్లాడుతూ.. బాల్యవివాహాలతో అనార్థాలు జరుగుతాయన్నారు. పెళ్లీడు వచ్చిన తర్వాతే పెళ్లిచేసుకోవాలని చెప్పారు. శ్రద్ధగా చదివి అభివృద్ధిలోని రావాలన్నారు. అనంతరం విద్యార్థినీలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ దుర్గమణి, సోషల్‌మొబిలైజర్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ జమునా రాణి, ఉపాధ్యాయులు మరోణి, శోభరాణి, ప్రమీళ, మాధవి, వైష్ణవి, లలిత, సరోజ, కవిత పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ముందస్తు జాగ్రత్తగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని వెటర్నరీ అసిస్టెంట్ సురేశ్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని గుజిరితండాలో సర్పంచ్ రాకేశ్‌తో కలిసి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతీ పశువుకు టీకా ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో ఓఎస్‌లు శంకర్, అరవింద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో కుళ్లిన గుడ్ల పంపిణీ

మనోహరాబాద్(తూప్రాన్): అంగన్‌వాడీలో పంపిణీ చేసే గుడ్లు కుళ్లి పోయాయని మండలంలోని రంగాయపల్లి గ్రామస్తులు శుక్రవారం ఆరోపించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు కోడిగుడ్లను పంపిణీ చేశారు. కాగా అవి కుళ్లిపోయి వచ్చాయని లబ్ధిదారులు ఆరోపించారు. అంగన్‌వాడీ టీచర్‌ను అడగగా తమకు వచ్చిన స్టాంప్‌వేసిన గుడ్లను పంపిణీ చేశానన్నారు. ఈ విషయాన్ని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సక్కుబాయిని వివరణ కోరగా.. విచారణ చేసి తగిన చర్యలు చేపడతానని తెలిపారు.

బడీడు పిల్లలు బడిలో ఉండాలి

కొల్చారం(నర్సాపూర్): బడీడు పిల్లలు తప్పనిసరిగా బడిలో ఉండాల్సిందేనని కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ కార్వెట్ స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాక్రుబాయ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొంగోడ్ ఉన్నత పాటశాలలో డ్రాపౌట్ విద్యార్థి పెంటయ్య ఇంటికి వెళ్లిన సాక్రు బాయ్ విద్యార్థి తల్లి,తండ్రితో మాట్లాడుతూ.. సమాజంలో మొదటగా పిల్లల భవిష్యత్‌కు కావాల్సింది విద్య అని, తప్పనిసరిగా విద్యార్థిని పాఠశాలకు పంపించాలని అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థిని పాఠశాలలో చేర్పించారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎజాజ్ సుల్తానా, సర్పంచ్ మంజుల ప్రాథమిక పాఠశాల చైర్మన్ స్వామి, ఉన్నత పాఠశాల చైర్మన్ గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గో కార్ట్ వాహనాల తనిఖీ పూర్తి

నర్సాపూర్: గోకార్ట్ రేసింగ్‌లో పాల్గొనే వాహనాల పనితీరును శుక్రవారం కాలేజీ నిర్వాహక బృందం తనిఖీ చేపట్టిందని బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్‌దూబె, మేనేజర్ బాపిరాజు తెలిపారు. తమ కాలేజీలో చేపట్టిన ఐపెక్ – 2023 కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శుక్రవారం పోటీల నిర్వాహక కమిటీకి చెందిన తనిఖీ బృందం సభ్యులు పోటీలో పాల్గొనే వాహనాలను తనిఖీలు చేశారని వారు చెప్పారు. కాలేజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, కాలేజీ డీన్ మురళీకృష్ణ, ఏఓ సురేశ్ తదితరులు పర్యవేక్షించారు.

తల్లిపాలే బిడ్డకు అమృతం



మెదక్ మున్సిపాలిటీ: తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ



పెద్దశంకరంపేటలో తల్లిపాలపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

మెదక్ మున్సిపాలిటీ: తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని పుట్టినబిడ్డకు ముర్రుపాలు తాగించాలని అంగన్‌వాడీ టీచర్లు రేణుక, స్మరణ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మెదక్ పట్టణంలోని పిట్లంబేస్–2 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు, గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు రేణుక, స్మరణ తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించారు. ఆశవర్కర్ లక్ష్మీదేవీ, బాలింతలు, గర్భిణులు, పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సదాశివపల్లి పంచాయతీ పాంపల్లిలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్ రాణి, సర్పంచ్ శోభ తదితరులు ఉన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): తల్లిపాలల్లో పుష్కలంగా పోషకాలు ఉన్నాయని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యరెడ్డి అన్నారు. మండలంలోని గోమారంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని చండూర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతను అంగన్‌వాడీ టీచర్ శశికళ వివరించారు.

హవేళీఘనపూర్: గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు పోషకాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బ్యాతోల్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండి పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లలు పుట్టిన వెంటనే ముర్రుపాలను తాగించాలని ఆమె మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యమ్మ, మిషన్ శక్తి జనరల్ స్పెషలిస్ట్ కవిత, ఏఎన్ఎం కమల, అంగన్‌వాడీ టీచర్ సరళ, స్వరూప పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవ ర్యాలీలో ఎంపీపీ భాగ్యలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు శ్రీశైల, శివకుమారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

తూప్రాన్: పట్టణంలో తల్లిపాలపై అవగాహన కల్పించిన వారిలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు ఇందిరా, ఉమా, ఏఎన్ఎం విజయ తదితరులు పాల్గొన్నారు.



కౌడిపల్లి(నర్సాపూర్): పాంపల్లిలో..



శివ్వంపేట(నర్సాపూర్): గోమారంలో ..



తూప్రాన్‌లో..

అప్పుల తెలంగాణగా మార్చారు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



మానెపల్లిలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న రాజిరెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): బంగారు తెలంగాణగా మారుస్తామని హామీనిచ్చి అప్పుల తెలంగాణగా మార్చారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి బీఆర్ఎస్‌ను విమర్శించారు. మండలంలోని యశ్వంతరావుపేట, మానెపల్లి గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వడ్ల రాజు, నారం పెద్ద బుచ్చయ్య, కట్ట రమేశ్ కుటుంబాలను ఆయన పరామర్శించి, బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. అందుగులపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం, చర్చ్‌లను సందర్శించి రూ.25 వేల చొప్పున విరాళం అందజేశారు. వెల్దుర్తి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో గత కొద్ది రోజులుగా నిరవధిక సమ్మె చేపడుతున్న పంచాయతీ కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, పీసీసీ మైనార్టీ సెల్ కార్యదర్శి హకీం, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణాగౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు యాదుల్, నర్సింహారెడ్డి, మల్లేశం, మైసయ్య, పోతిరెడ్డి పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



జెండా ఎగురవేస్తున్న నాయకులు

నర్సాపూర్: బీఎస్పీ బలోపేతానికి నాయకులందరూ సమష్టిగా కృషి చేయాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ సూచించారు. పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నర్సాపూర్ చౌరస్తా వద్ద జెండా ఎగురవేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కుతాడి నర్సింలు మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ నాయకులు మాణయ్య, శాంతయ్య, జనార్దన్‌గౌడ్, రమేశ్, పవన్, నగేశ్, రాణి, సోని పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలి

మనోహరాబాద్(తూప్రాన్): ప్రతీ ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గౌతోజీగూడెం గ్రామంలో ఇంటి యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాలు అధికంగా కురుస్తుండటంతో పరిసరాల్లో నీరు నిలుస్తుందని, పరిసరాలలో నీరు నిల్వలేకుండా చర్యలు చేపట్టాలన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణుకుమార్, తదితరులున్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని చల్మెడ గ్రామంలో సర్పంచ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో డ్రైడే నిర్వహించారు. ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి, నీటి గుంతలో ఆయిల్ బాల్స్ వేయించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు ఫ్రైడే డ్రైడే నిర్వహించారు.



నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

హవేళీఘనపూర్: ప్రజలు ప్రస్తుతం వర్షాకాలం సీజన్‌లో ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని మెదక్ ఎంపీడీఓ ప్రశాంత్ అన్నారు. శుక్రవారం మెదక్ మండల పరిధిలోని ఖాజిపల్లి, మాచవరం గ్రామాల్లో డే డ్రైవ్ యాక్టివ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించారు.

రైతుబీమా దరఖాస్తుకు నేడు చివరిరోజు

కౌడిపల్లి(నర్సాపూర్): రైతుబీమ చేసుకునేందుకు ఈనెల 5వ తేదీ చివరి రోజని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ రాజశేఖర్‌గౌడ్ శుక్రవారం తెలిపారు. ఈనెల 5న సాయంత్రం వరకు ఏఈఓల వద్ద రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏఈఓ దివ్యశ్రీ, సృజన పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

మెదక్: వైన్స్‌ల నిర్వాహణ కోసం 2023 – 2025 రెండేళ్ల పాటు ఆశావహులు దరఖాస్తులు చేసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ రజాక్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని 49 వైన్స్‌ల నిర్వాహణకు ఈనెల 4 నుంచి 18 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.

సన్మానం

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లి మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ ఆంజనేయులును ఎంపీపీ రాజునాయక్, మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు, రైతుబంధు అధ్యక్షుడు రామాగౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కొత్తచెరువుతండా సర్పంచ్ పద్మ, నాయకులు ఆర్ఐ శ్రీహరి పాల్గొన్నారు.

జిల్లాకు మంచిపేరు తేవాలి

మెదక్ మున్సిపాలిటీ: ఉత్తమ సేవలతో జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని గౌడ సంఘం నాయకులు అన్నారు. గౌడ హాస్టల్ నిర్వహణ కమిటీ సభ్యుడిగా గూడూరి కృష్ణగౌడ్ ఎన్నిక కావడంపై పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అతన్ని సన్మానించారు. శుక్రవారం స్థానిక సాయి బాలాజీ గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడిగా కృష్ణగౌడ్‌ను ఆలయ కమిటీ అధ్యక్షులు సురేందర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్‌గౌడ్ సన్మానించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతారెడ్డి



చెక్కును అందిస్తున్న సునీతారెడ్డి, పలువురు నాయకులు

నర్సాపూర్: సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరం లాంటిదని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఆమె శుక్రవారం నర్సాపూర్‌లోని తన గృహంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేద ప్రజలకు చేయూతగా సీఎంఆర్ఎఫ్ పథకానికి సీఎం కేసీఆర్ నిధులు నిరంతరం కేటాయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, లలిత, మహ్మద్, స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం చేయాలి

తన భర్త శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దివంగత వాకిటి లక్ష్మారెడ్డి 24వ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 15న ఏర్పాటు చేసే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని లక్ష్మారెడ్డి మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి కోరారు. రక్తదాన శిబిరం పట్టణంలోని చాముండేశ్వరీ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేశామని చెప్పారు. లక్ష్మారెడ్డి అభిమానులు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని ఆమె కోరారు.

శివ్వంపేట(నర్సాపూర్): బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో మృతి చెందిన బాధిత కుటుంబాలను శుక్రవారం సునీతారెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, బాబురావు, హరికిషన్, ఎంపీటీసీ సత్తిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యాదగౌడ్, లాయక్, మహేందర్‌రెడ్డి, విరేశ్, మహిపాల్‌రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, దుర్గం రమేశ్, రాములుగౌడ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



రాజేందర్‌రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

హవేళీఘనపూర్: మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాగాపూర్ సర్పంచ్ రాజేందర్‌రెడ్డి శుక్రవారం బీఆర్ఎస్‌లో నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆయనకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపులేదని, పార్టీలో అభివృద్ధి కోసం ప్రశ్నించే వారిపై చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి అధికార పార్టీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సహకరించడం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని అందుకే పార్టీలో చేరినట్లు ప్రకటించారు.

దళితబంధు అందరికీ ఇవ్వాలి



అల్లాదుర్గం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దళిత కుటుంబాలు

అల్లాదుర్గం(మెదక్): దళితబంధు ఇస్తే అందరికి ఇవ్వాలని, లేకుంటే ఎవ్వరికీ ఇవ్వొద్దని దళిత కుటుంబాలు అల్లాదుర్గంలో శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో 40 దళిత కుటుంబాలు ఉంటే ఇందులో కేవలం ముగ్గురికే ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ కుటుంబానికి దళితబంధు ఇవ్వాలని వెంకట్‌రావ్‌పేట గ్రామానికి చెందిన 30 కుటుంబాల వారు ధర్నా చేసి, కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. వెంకట్‌రావ్‌పేటలో 40 దళిత కుటుంబాలుంటే కేవలం ముగ్గురికి మాత్రమే దళితబంధు ఇవ్వడం సరికాదన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే స్పందించి స్థానికులకే దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రోడ్డును బాగు చేయండి

గ్రామస్తుల ఆందోళన



వెల్దుర్తి – ఉసిరికపల్లి రోడ్డుపై ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

శివ్వంపేట(నర్సాపూర్): పాడైపోయిన రోడ్డుని బాగుచేయాలని డిమాండ్ చేస్తూ పలు గ్రామాల ప్రజలు శుక్రవారం రోడ్డుపై ఆందోళన చేశారు. ఉసిరికపల్లి చౌరస్తా నుంచి పోతులబోగూడ వరకు రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల గ్రామస్తులు మాట్లాడుతూ.. రోడ్డుని బాగుచేయాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. స్పందన లేదని వాపోయారు. రోడ్డుని బాగుచేయాలని డిమాండ్ చేస్తు శుక్రవారం పాడైపోయిన ఉసిరికపల్లి – వెల్దుర్తి ప్రధాన రోడ్డుపై పాంబండ, పోతులబోగూడ, ఉసిరికపల్లి, పలు గిరిజన తండాలకు చెందిన గ్రామస్తులు ఆందోళన చేశారు. రోడ్డు ధ్వంసం కావడంతో ఆర్టీసీ బస్సులు రావడం లేదని, ఆటోలు కూడా సక్రమంగా రాకపోవడంతో 5 కిలో మీటర్లు నడిచివెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్లప్పుడు గ్రామాల్లోకి వచ్చే రాజకీయ నాయకులకు ఈ రోడ్డు దుస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రోడ్డు బాగుచేయకపోతే నిత్యం ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

నల్లాల నుంచి కలుషిత నీరు సరఫరా

నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో భగీరథ నల్లాల నుంచి శుక్రవారం కలుషిత నీరు సరఫరా అయిందని ప్రజలు తెలిపారు. ఉదయం నల్లాల నుంచి వచ్చిన నీరు కొంచెం పసుపు రంగు ఉండడంతో పాటు పలు చోట్ల చిన్న చిన్న పురుగులు వచ్చాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్‌ను వివరణ కోరగా.. తన దృష్టికి వచ్చిందని, తమ సిబ్బందిని పంపి పరిశీలించి, చర్యలు తీసుకుంటానని తెలిపారు. భగీరథ పథకం డీఈఈ ప్రవీణ్‌కుమార్‌తో కలుషిత నీరు సరఫరా విషయాన్ని ప్రస్తావించగా.. శనివారం ఉదయం పలు నల్లాల నుంచి నీటిని సేకరించి శాంపిల్స్ పరీక్షిస్తామన్నారు.

ఆధునిక సాగు లాభదాయకం



డ్రమ్ సీడింగ్‌తో వరినాట్లు వేస్తున్న రైతు

శివ్వంపేట(నర్సాపూర్): ఆధునిక పద్ధతుల ద్వారా సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందని ఏఈఓ సుభాశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గూడూర్ గ్రామంలోని రైతు చరణ్ పొలంలో వరి డ్రమ్ సీడింగ్ పద్ధతిలో నాటు వేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. డ్రమ్ సీడింగ్ పద్ధతిలో నాటు వేయడం ద్వారా కూలీల ఖర్చు ఎకరానికి 6 వేలు తగ్గుతుందని, 15 రోజుల ముందు వరికోతకు వస్తుందని చెప్పారు. అధిక దిగుబడి సాధించవచ్చునని తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ **సన్మానం**

హవేళీఘనపూర్: హవేళీఘనపూర్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్‌గౌడ్‌ను వైస్ ఎంపీపీ రాధాకిషన్‌యాదవ్ శుక్రవారం సన్మానించారు. మండలంలో ప్రజల రక్షణ కోసం అందుబాటులో ఉండి సేవలందించాలని వారు అన్నారు. ఇందులో కాపు కిషన్‌తదితరులు పాల్గొన్నారు.

◆ **నర్సాపూర్ తహసీల్దార్ బదిలీ**

నర్సాపూర్: నర్సాపూర్ తహసీల్దార్‌గా పని చేసిన అంజనేయులు కౌడిపల్లికి బదిలీ అయ్యారు. కౌడిపల్లి తహసీల్దార్ కమలాద్రి బదిలీపై ఇక్కడికి వచ్చారు. కాగా కమలాద్రి మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

◆ **సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

టేక్మాల్(మెదక్): మండలంలోని దనూర గ్రామంలో బీసీ కాలనీలో శుక్రవారం సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన కేసుగుణమ్మకు రూ.16వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని బ్రహ్మేంద్ర టాకీస్ వీధిలో సర్పంచ్ శ్రీనివాస్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.

◆ **టేక్మాల్ నూతన తహసీల్దార్‌గా మల్లయ్య**

టేక్మాల్(మెదక్): టేక్మాల్ మండల నూతన తహసీల్దార్‌గా డి.మల్లయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మెదక్ ఆర్డీఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా పని చేసిన మల్లయ్య ఇక్కడికి తహసీల్దార్‌గా పదోన్నతిపై వచ్చినట్లు తెలిపారు. ఇదివరకు టేక్మాల్‌లో తహసీల్దార్‌గా పని చేసిన హర్దీప్‌సింగ్ మెదక్ కలెక్టరేట్ కార్యాయాలనికి బదిలీపై వెళ్లారు.

◆ **షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమిపూజ**

మెదక్: పట్టణ పరిధిలోని చర్చి గేటు వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మినీస్టిరియల్ కన్వీనర్ రెవ డానియల్, డయాలసీస్ పెద్దలు ప్రభుకిరణ్, సోలోమోన్, సామ్‌సన్, రవికుమార్, దానియెల్, జాయ్‌ముర్రె, జ్ఞానప్రసాద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

◆ **ఉచిత వైద్య శిబిరం**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని రామాయపల్లిలో జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్, సీఎమ్మార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పార్వతీ, ఉప సర్పంచ్ వెంకటేశ్, కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రతన్‌లాల్, భాస్కర్‌గౌడ్, విఠల్‌గౌడ్, సాయిబాబా, జక్కుల కృష్ణ, నర్సింలు, శ్రీనివాస్, జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, సీఎమ్మార్ వైద్యులు దుర్గాప్రసాద్‌రెడ్డి, మధు, రియాజ్, వాలంటీర్లు, తదితరులున్నారు.

◆ **పంచాయతీ పంపుసెట్ చోరీ**

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని టిక్యదేవమ్మగూడెం పంచాయతీకి సంబంధించిన పంపుసెట్, ఇతర సామగ్రి చోరి చేశారు. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. టిక్యదేవమ్మగూడెం పంచాయతీకి సంబంధించిన సామగ్రిని అంగన్‌వాడీ కేంద్రంలో ఉంచారు. గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి అంగన్‌వాడీ కేంద్రం తాళం పగులగొట్టి అందులోని కొత్త సింగిల్‌ఫెజ్ పంపుసెట్‌తో పాటు స్టార్టర్ డబ్బా, కేబుల్ వైర్ ఇతర సామగ్రిని చోరీ చేశారు. ఉదయం గుర్తించిన పంచాయతీ సిబ్బంది పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

◆ **ఐఈఆర్‌పీలకు నియామక పత్రం అందజేత**

కౌడిపల్లి(నర్సాపూర్): ఉమ్మడి కౌడిపల్లి, చిలిప్‌చెడ్ మండలానికి వచ్చిన ఐఈఆర్‌పీ (ఇన్‌క్లూజీవ్ ఎడ్యూకేషన్ రిసోర్స్ పర్సన్) ఎంపిక అయి మండలానికి వచ్చిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ బుచ్చానాయక్ నియామక పత్రాలను అందజేశారు. కౌడిపల్లి మండలానికి అఖిల, మహేశ్వరీ, చిలిప్‌చెడ్ మండలానికి సుజాతను కేటాయించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి విద్యాబోధన చేయనున్నట్లు ఎంఈఓ చెప్పారు.

◆ **ఈవీఎంలపై అవగాహన**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్న, కొట్టాల, లింగంపల్లి గ్రామాల్లో శుక్రవారం అధికారులు ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆర్ఐ శ్రీహరి ఆధ్వర్యంలో ఈవీఎంపై అవగాహన కల్పించారు.

◆ **సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం**

నర్సాపూర్: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రాజుయాదవ్ శుక్రవారం ప్యాక్స్ ఆఫీసు ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ప్యాక్స్ డైరెక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

◆ **చెరువుకట్టపై హరితహారం**

చేగుంట(తూప్రాన్): మండలంలోని వడియారం చెరువు కట్టపై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటారు. ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ సిద్దార్థ, యాదాగౌడ్, వెంకట్‌గౌడ్, రామస్వామిగౌడ్, సత్తయ్య, సత్యనారాయణ, వెంకటరమణగౌడ్, భూమాగౌడ్, శివరాములు, గౌడ సంఘ నాయకులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. భా

◆ **అభ్యాసన సామగ్రితో ఆకట్టుకునే బోధన**

పాపన్నపేట(మెదక్): అభ్యాసన సామగ్రితో విద్యార్థులను ఆకట్టుకునేలా బోధన చేయొచ్చని పాపన్నపేట మండల విద్యాధికారి నీలకంఠం అన్నారు. శుక్రవారం ఆయన కొత్తపల్లిలో జరుగుతున్న తొలిమెట్టు గణిత విషయ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ అంజాగౌడ్, కాంప్లెక్స్ హెచ్ఎం ప్రతాప్‌రెడ్డి, రిసోర్సు పర్సన్‌లు స్వామి, విక్రాంత్, సంతోష్, ప్రవీణ్, రవీందర్‌రెడ్డి, దుర్గారాములు, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

◆ **131 రోజులకు చేరిన దీక్షలు**

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధనకోసం రామాయంపేటలో కొనసాగుతున్న దీక్షలు శుక్రవారం నాటికి 131 రోజులకు చేరుకున్నాయి. ప్రభుత్వం డివిజన్ ప్రకటించే వరకు ఆందోళన విరమించమని అఖిలపక్షం నేతలు ప్రకటించారు.

◆ **వ్యవసాయేతర భూముల క్రమబద్ధీకరణ**

మెదక్ మున్సిపాలిటీ: పట్టణ ప్రజలు నోటరీ ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయేతర భూములను రిజిస్ట్రేషన్ ద్వారా క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసినట్లు తెలిపారు.